*Pls use news item*

తెలంగాణకు హరితహారంలో భాగంగా అటవీ శాఖ ఇవాళ (31.08.2018) పెద్ద ఎత్తున ప్లాంటేషన్ చేపట్టింది.

లక్ష్యం మేరకు ఒక్కో శాఖకు ఒక రోజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం సూచించింది.

దీనిలో భాగంగా అటవీ శాఖ తమ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో మొక్కలు నాటింది.

ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్కూలు పిల్లులు, పోలీసులు, సైనిక సిబ్బంది ఇలా సమాజంలోని అన్ని వర్గాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అన్ని జిల్లాల్లో వివిధ వర్గాలు రక్షిత అటవీ ప్రాంతాలు, క్షీణించిన అటవీ ప్రాంతాలు, అర్బన్ పార్కుల్లో మొక్కలు నాటించే కార్యక్రమం కొనసాగింది.

విద్యార్థులను అటవీ ప్రాంతాలకు తీసుకువెళ్లి మొక్కలు నాటించటంతోపాటు అడవుల ప్రాధాన్యత, వన్యప్రాణుల ఆవశ్యకతపై అటవీ అధికారులు అవగాహన కలిగించారు. పర్యావరణ పరిరక్షణం కోసం పాటుపడాలని, మిగిలిన వారిని విద్యార్థులే జాగృతం చేయాలని కోరారు.

అటవీ శాఖ అధికారులు, సిబ్బంది అందరూ వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. Pccf PK Jha, adl pccf RM Dobriyal యాదాద్రి రాయగిరి అర్బన్ పార్క్ లో పాల్గొన్నారు.